# Criterion VII

# Institutional Values and Best Practices

**7.1.9 Sensitization of students and employees of the Institution to the constitutional obligations: values, rights, duties and responsibilities of citizens. Details of activities that inculcate values; necessary to render students into responsible**


6 నమస్తే తెలంగాణ గురువారం 1, నవంబర్ 2018- సంగారెడ్డి


# ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివస్



రన్‌ఫర్ యూనిటి ప్రారంభిస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ భరత్‌ప్రసాద్, ప్రిన్సిపాల్

**సంగారెడ్డి చౌరస్తా:** రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను బుధవారం స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్-1,2,3 విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి 33వ ఎన్‌సీసీ బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ భరత్‌ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన రన్‌ఫర్ యూనిట్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఏక్తా దివస్‌ను పురస్కరించుకుని ఎన్‌సీసీ క్యాడెట్లు నిర్వహించిన పరేడ్ అందరినీ ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనాన్ని లెఫ్టినెంట్ కల్నల్ భరత్‌ప్రసాద్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రముఖ ర్జీతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దాదాపు 500లకు పైగా సంస్థానాలను భారత సమాఖ్యలో విలీనం చేసి సమైఖ్య భారతావని నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన దేశ ఉక్కుమనిషిగా దేశ ఉక్కుమనిషిగా సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ గుర్తింపు పొందారని తెలిపారు. భరత్ ప్రసాద్ మాట్లాడుతూ జీవితంలో త్వరగా ఎదుగాలంటే ఒంటరిగా ప్రయాణించాలని, అత్యున్నతంగా ఎదుగాలంటే కలిసి పయనించాలని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం ఉన్న భావ ప్రకటన స్వేచ్ఛ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం క్విజ్ తదితర పోటీల విజేతలకు వారు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్‌సీసీ అధికారి మనోజ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీశ్వర్, నాగరాజు, అధ్యాపకులు విశ్వేశ్వరశర్మ, జ్యోత్స్న, డాక్టర్ వెంకటేశం, మంజుశ్రీ, శ్రీధర్‌లున్నారు.

**దేశ సమైక్యతను కాపాడాలి...**

దేశ సమైక్యతను ప్రతి ఒక్కరూ కాపాడాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 143వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని సర్దార్ వల్లాభాయ్ పటేల్ విగ్రహానికి బీజేపీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం బానిస సంకెళ్ల నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేశ్వరరావు దేశ్‌పాండే, చంద్రశేఖర్, జగన్, నర్సారెడ్డి, నాగరాజు, అనురాధరెడ్డి, కసిని వాసు, మల్లేశం, సత్తమ్మ, విజయ్‌కుమార్, శివంగుల నాగరాజు, హన్మంత్ రెడ్డి, నర్సింహారెడ్డి, రమేశ్, శ్రీపతిరావు పాల్గొన్నారు.

**ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు...**

**కొండాపూర్:** మండలపరిధిలోని మల్కాపూర్ శివారులో బుధవారం సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి వేడుకలను మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలు మండల అధ్యక్షుడు ఎల్లయ్య అధ్యక్షతన జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఐక్యత దినోత్సవం ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మాజీ ఎంపీపీ రాజేశ్వరరావు దేశ్‌పాండే, ఉపాధ్యక్షురాలు సత్యమ్మ, నాయకులు ఈశ్వర్, మల్లేశం, వేమారెడ్డి, సత్యనారాయణ, బుచ్చయ్య, సాయికుమార్, శ్రీకాంత్‌రెడ్డి, వీరేశం, వెంకటేశం, మాణయ్య, నర్సింహులు, వీరేశం, ప్రవీణ్, అనీల్ పాల్గొన్నారు.

**'తెలంగాణ విముక్తి ప్రదాత పటేల్'...**



వల్లభ్ భాయ్ పటేల్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

**సదాశివపేట టౌన్:** భారతదేశ సమైక్యతకు పునాదులు వేసి దేశాన్ని ఏకతాటిపై తెచ్చి తెలంగాణ విముక్తి ప్రదాత, ఉక్కు మనిషి దేశ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆనాడు తీసుకున్న చొరవ వల్లే ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చిందని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రినిపాల్‌లు పతాంజలి, వెంకటరత్నం అన్నారు. బుధవారం కళాశాలలో పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపక బృందంతో దేశ సమైక్యత కోసం ప్రతిఒక్కరూ పాటు పడాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌లు మాట్లాడుతూ అఖండ భారతావని ఏర్పాటులో సర్దార్ పటేల్ చూపిన తెగువ చరిత్ర మరువలేనిదని దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశవ్యాప్తంగా 500ల సంస్థానాలను దేశంలో విలీనం చేసి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా అవతరించడంలో ఆయన చేసిన కృషి ఎంతో అద్భుతమన్నారు. పటేల్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**జూనియర్ కళాశాలలో...**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్రీయ ఏక్తా


నమస్తే తెలంగాణ సంగారెడ్డి
Thu, 01 November 2018
epaper.ntnews.com/c/33616010



Rastriya Ektha Diwas is celebrated in the college on 31 October

**Our college celebrates National Unity Day on 31 October. As part of these celebrations, students are sensitised to participate in various activities including taking oath, rallies, elocutions, quiz and other activities. Paper clipping is enclosed. It covered how actively the students participated in the activities that covered unity of nation.**